మగాళ్ళు

కెప్టెన్ షేక్ మౌలాలీ

ఆంధ్రప్రదేశ్‌లోని ఒక నగరం శివార్లలో ఉన్న ఒక కాలనీ అది. డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, లెక్చరర్లు, ఆఫీసర్లు, పెద్ద వ్యాపారులు కలిసి ఒక సంస్థగా ఏర్పడి అత్యంత ఆధునిక సౌకర్యాలతో చక్కని భవనాలు నిర్మించుకున్నారక్కడ. సతత హరిత వృక్ష రాజముల నుండి పరిమళపూరిత వివిధ పుష్పజాతుల, ఫల వృక్షాలు కాలనీ అంతటా వ్యాపించాయి. పగలంతా నగరంలో రణగొణ ధ్వనుల మధ్య తమ తమ కార్యక్రమాలను పూర్తి చేసుకొని సాయం సమయానికల్లా ఎవరి క్వార్టరుకు వారు చేరుతుంటారు.

ఆ కాలనీ ఏర్పడే సమయంలో ఒకే తరగతి వారయితే చాల హుందాగా ఉంటుందని భావించి, తక్కువ స్థాయి వారికి అందులో చోటివ్వలేదు. అయితే నాలుగు సంవత్సరాలు గడిచేసరికి అక్కడి జన సమూహంలో ఆప్యాయత, ఆత్మీయత పెంపొందడానికి బదులు పరస్పర ద్వేషభావం లేకపోయినా, అసూయ ఛాయలు పెరిగి ప్రశాంతతకు బదులు నిస్తబ్ధత బాగ చోటు చేసుకుంది.

"ప్రాక్టీసు లేని లాయరు, శాంపిల్ మందులు అమ్ముకుంటూ చిన్న - చిన్న జబ్బులను కూడ కాంప్లికేటిడ్‌విగ సృష్టించి రోగులను భయాందోళనలకు గురిచేసి విపరితంగ డబ్బు గుంజే డాక్టరు, కాంట్రాక్టర్లతో కుమ్మక్కయి ప్రభుత్వానికి ద్రోహం చేయడానికి వెనుకాడని ఇంజినీరు, కాలేజీలో పాఠాలు చెప్పకుండా ఇంటి దగ్గర మిని ట్యుటోరియల్ కాలేజి నడిపే లెక్చరరు, కవరుపై కవరు పుచ్చుకుని లక్షలు వెనకేసుకున్న ఆఫీసరు, సమాజాన్ని నిలువునా దగా చేసే వ్యాపారి,"- అని ఆ కాలనీలో ఒకరిని గూర్చి మరొకరి అభిప్రాయం. కథ అంతటితో ఆగక ఒక్కోసారి తమలో తాము దుష్ప్రచారాలు చేసుకోవడం కూడ మొదలెట్టుకున్నారు. ఫలితంగ ఆ కాలనీలో ఏ ఇద్దరు వ్యక్తులు కలుసుకున్నా, మూడో వ్యక్తిని గురించి చెప్పుకోవడం పరిపాటి అయింది.

అయితే రోడ్డుమీద కలుసుకున్నప్పుడు మాత్రం "హలో హౌ ఆర్ యూ!","హౌ డుయు డూ!', "ఫైన్ థాంక్యూ!" లాంటి పైపై మర్యాదలు అడపా -దడపా సమయం గడవటానికి కాక్ టైల్ లాంటి ఆంతరిక మర్యాదలు జరుగుతుంటాయి. కాని వీటిలో ఎక్కడా స్పందన, స్నేహం, మాధుర్యం మచ్చుకైనా కన్పించవు. ఇక మహిళలు మాత్రం పేరంటాలు, నోముల పేరిట తరచు కలుసుకోవడం చేస్తుంటారు. వారిలో మాత్రం పరస్పర అవగాహన కొంతవరకు కానవస్తుంది

బయట నుండి ఎవరయినా వ్యక్తి వచ్చి చూస్తే, ఆ సుందర హర్మ్యాలు ప్రశాంత విశ్రాంత మందిరాలనిపిస్తాయి, ఆ కాలనీ ఒక పావన బృందావనంలాగే కనిపిస్తుంది. కాని బృందావనంలోని తాపసికతకు బదులు అక్కడ నీరవత తాండవిస్తుంది అరిషడ్వర్గాలు విజృంభించి, మనస్సులు వికలమై దాదాపు అందరికి అక్కడ బి. పి. హెచ్చు దశలో ఉంటుంది. కాలం గడిచేకొలది 'ఎవరికి వారే' అన్నట్లు 'వన్‌సెన్' పెరిగి, సాటివారి మిద విశ్వాసం తగ్గి, ఇంటిక నాలుగు కుక్కల్ని పెంచుకుంటూ, వాటితోనే ఎక్కువ కాలక్షేపం చేయసాగారు బొమ్మలు సరిగ కన్పించని టి. వి. సెలవు రోజుల్లో అడపా - దడపా కొంత సమయాన్ని తీసుకుంటుంది.

రెండు వందలకు పైచిలుకు భవనాలు లేచిన ఆ కాలనీలో దాదాపు అంతా స్వంతదారులే ఉంటున్నారు. ఎక్కడైనా అద్దె ఇళ్ళు ఉంటే పదికి మించవు. ఓ అద్దె ఇంట్లో కొత్తగా చేరిన లేడి డాక్టర్ అందరి చర్చకు కేంద్రమయింది.

ఒక బిల్డింగు కాంపౌండు గేటుకు తగిలించబడ్డ 'డాక్టర్ శారద' అనే నేమ్ బోర్డు అందరి దృష్టి నాకర్షించింది.

ప్రతి రోజు ఉదయంతొమ్మిదయ్యేసరికల్లా చేతిలో స్టెతస్కోపుతో ఆమెబయటికొస్తుంది. హిరణ్య వర్ణపు శరిర కాంతికి, తెల్లని చిర మరికొంత వన్నె చేకూరిస్తే నుదుటి సింధూరం నిండుతనం తెస్తుంది. గేటుకు తాళం బిగించి, కొంత దూరం నడిచి బస్సు కోసం వెయిట్ చేస్తుంది వచ్చే - పోయే ఆ కాలనీ కళ్ళు మరికొంత విచ్చుకొని ఆమె వైపు ప్రశ్నార్థక భావాలతో, ఆకలి దృక్కులతో చూస్తూ ఉంటాయి.

కాని -

"యాకుందేందు తుషారహార ధవళా
యశుభ్రవస్త్రాన్వితా!"

అన్నట్లు, ఆమె నిశ్చలంగ సిటి బస్సులో వెళ్ళి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసి సాయంత్రం వేళకు తిరిగి నివాసం చేరుతుంది.

ఆ కాలనీలోని బడా - బడావారంతా చీకటి సమావేశాల్లో, చల్లని వాతావరణంలో వెచ్చబడుతూ, మోతాదుకు మించి తీర్థం సేవించి, కైపు ఎక్కువయి, అంతా కలిసి కట్టుగ తమ మనః పంకిలాలను ఆ డాక్టరమ్మకేసి విసురుతారు.

"వయసు పాతిక - ముప్పయి కంటె మించదు!"

"పాపం ఒంటరి జీవితం!'

'ఒక్కతే అంత పెద్ద ఇంట్లో ఉండటానికి భయం లేదేమో!"

"మొత్తానికి అందాలరాశి!"

"కాని ఏం లాభం! అడవి గాచిన వెన్నెల!!"

"ఇంతకు ఒంటరి జీవితమేనా?"

'మేనా కాదు! ఒక్కతే ఉంటుంది."

'వంటమనిషి?"

"ఎవరూ లేరుమల్లే ఉంది. పొద్దున్నే పని మనిషి వచ్చి పాచి పని చేసి వెళ్తుంది."

"మిగతావివరాలు ఏమిటో !"

"మి ఆవిడను పంపించి కనుక్కోండి .. తర్వాత మా క్కూడా వివరంగ చెప్పండి!"

"అమ్మ బాబోయ్! మా ఆవిడ నన్ను చంపేస్తుంది అసలే అనుమానం మనిషి."

"పెళ్ళయ్యిందో లేదో!"

"ఏం, మిరేమయినా ప్రయత్నం చేస్తారా?"

"మిరు నా గురించి రికమండ్ చేస్తారా!"

"వెయిట్ అండ్ ట్రై! లెట్ అజ్ బి నాట్ హేస్టీ!'

"విడాకుల కేసని నా అనుమానం."

"అది తెలుస్తుందిగా!"

"టైమ్ ఒకటిన్నర దాటింది. ఇక లేద్దామా .. రేపు ఎస్ టిన్‌లో తిరిగి కలుద్దాము."

"బాయ్!"

'గుడ్ నయిట్!"

"నో ... నో ... గుడ్ మార్నింగ్ . ఇట్ ఈజ్ ఎబౌట్ టు ఒ క్లాక్ నౌ!"

నవ్వులు!

ఈ విధంగ సాగుతుంటుంది ఆ కాలనీ నాగరిక సభ్యుల అంధకార సమావేశం.

ఒక రోజు లాయరు కాశీనాధం తన తమ్ముడు లోకనాధాన్ని అందరికి పరిచయం చేశాడు - "మా వాడు బరంపురంలోని ఒక ప్రైవేటు కంపెనిలో ఫైనాన్స్ మేనేజరుగ ఉంటున్నాడు. మంచి స్పోర్ట్స్‌మన్. కరాటే - జూడోలలో బాగ చేయి తిరిగినవాడు. బ్లాక్ బెల్ట్‌కూడ ఉంది. కావాలంటే మనమంతా కరాటే నేర్చుకోవచ్చు! ఫీజు సంగతి తర్వాత ఆలోచిద్దాం. ప్రస్తుతం నెల రోజులు సెలవు మిద వచ్చాడు."

అంతా సరేనంటే సరేనసుకున్నారు. అందరూ యనిఫారం కుట్టించి ప్రతి రోజు ఉదయాన్నే రోడ్లన్ని కలియ పరుగెత్తడం, ఎక్సర్‌సైజు వగయిరాలు వేయసాగారు. నెల రోజుల్లో తామంతా గొప్ప యోధులయిపోయినట్లుగ భావించుకున్నారు.

ఎండాకాలం వచ్చింది. బావుల్లో నీరు ఇంకిపోవడం, పంపుల్లో నీళ్ళు రాకపోవడం, కరెంటు కోతలాంటి వేసవి లక్షణాలతో పాటు దొంగతనాలు

కూత ఉధృతంగ ఉన్నాయి.

రాత్రిళ్ళు లోపల పడుకుందామనుకుంటే కరెంటు లేకపోవడంతో ఫ్యానులు, ఎ సి లు పనిచేయక ఊపిరాడడంలేదు పోని ఆరుబయట పడుకుందామంటే దొంగల బెడద కాపలాకు కొన్ని కుక్కలు అలంకారప్రాయంగ మిగిలి టామి, జూలీ, జాని, రీటా . అంటూ పిలుచుకోటానికి మాత్రమే ఉపయోగపడుతున్నాయి

రోజులు గడిచే కొలది దొంగల రద్దీ ఎక్కువయింది ఇళ్ళను వరుసపెట్టి దోచుకోసాగారు కొన్ని ఇళ్లకు కన్నాలు వేస్తే, కొన్నింటికి కిటికీ ఊచలు వంచారు. మరికొన్ని ఇళ్ల వాకిళ్ళు పగులగొట్టారు

పోలీసులకు రిపోర్టులు వెళ్లాయి వాళ్ళు కూడ వచ్చి గస్తీ తిరిగి పోతున్నారు కాని విచిత్ర మేమిటంటే పోలీసులు తిరగడానికి సరిగ్గా అరగంట తేడాతో దొంగతనాలు జరుగుతున్నాయి దీంతో కాలనీలో మరికొంత కలవరం పెరిగి కొందరు, పోలీసుల మీద అనుమానం వ్యక్తం చేశారు

అందువలన పోలీసులు రెచ్చిపోయి "పెరిగే జనాభాను, ఏరియాను దృష్టిలో పెట్టుకుని మా, పోలీసు బలాన్ని కూడ పెంచాలండి! ఇప్పటికే మా, శక్తికి మించిన డ్యూటీ చేస్తున్నాము. మీరెట్లాగు మమ్మల్ని అనుమానించారు కనుక రేపటి నుండి మా పోలీసువారు మీ కాలనీకి అసలు రారు మీ తంటాలు మీరు పడండి!" అని కచ్చితంగ చెప్పేశారు

మరునాటి నుండి దొంగల భయం మరి పెరిగిపోయింది. సాయంకాలం ఏడు దాటితే అంతా బయటకు రావడం మానేశారు. పూర్తిగ తెల్లవారితేనే తలుపులు తెరచుకుంటున్నాయి ఎప్పుడు, ఎవరి ఇంట్లో దొంగలు పడతారో చెప్పలేని స్థితి. పైగా ఇంటిలోని వారందరిని చావమోది మరి దోచుకుంటున్నారు ఈ అదను కనిపెట్టి, పగలు బజార్ల వెంట పెద్ద మనుషులుగా చెలామణి అవుతూ తిరిగే బాపతు కూడ సొమ్ము చేసుకోసాగారు

ఈ భయోత్పాత వాతావరణం మూలాన చీకటి సమావేశాలు మరుగున పడినయ్. "మంచి రోజులు రాకపోతాయా! ఇప్పటి మోతాదు కూడ అప్పుడు లాగించక పోతామా" అని సర్దుకున్నారు సదరు కాలనీలోని నాగరిక పురుష పుంగవులు.

ఒక అర్ధరాత్రి వేళ "అమ్మో .. నాయనో . దొంగలు! ... దొంగలు!!" అన్న కేకలు ఓ ఇంట్లోంచి వినిపించి, కాలనీ అంతా మేల్కొంది. కాని, కాలు బయట పెట్టినవారు లేరు. కనీసం లైట్లయినా వేయకుండ, "లైట్లు వేస్తే దొంగలు ఎక్కడ కక్ష పెంచుకొని తడాకా చూపిస్తారో!" అనుకుంటూ, చీకట్లోనే దాక్కొని కిటికీల గుండ బయటకు చూస్తున్నారు

అది ఇటీవలనే రిటైరైన ఓ ఆఫీసరు ఇల్లు. కూతురు పెళ్లి చేయాలి అబ్బాయిని చదివించాలని, ఇల్లు కట్టించుకోవాలని, ఇక ముందు ఈ పై సంపాదన' ఉండదు కదా' అని రిటైరు కాబోయే ముందు మూడు తరాలకు సరిపడ మూటగట్టి ముక్కంటికి కూడ తెలియకుండ భద్రంగ దాచాడు

కాని ఏం లాభం తలుపులు పగులగొట్టి లోన ప్రవేశించిన దొంగలు ఇంటి వారందరిని చావమోది ఉన్నదంతా మూటగట్టుకున్నారు

'నోరు విప్పితే ప్రాణాలకే ముప్పు' అని భావించిన ఆ కుటుంబ సభ్యులు కిక్కురుమనకుండ బొమ్మలలాగ చూస్తుండిపోయారు

అంతా ఒలుచుకున్న ఆ దొంగల దృష్టి ఆ ఇంటి ఇల్లాలు అనసూయమ్మపై పడింది వారిలో ఒకడు ఆమె 'తాళి'ని పట్టుకున్నాడు

పాపం ఆ ఇల్లాలు అతనికి చేతులు జోడించి వదలమని ప్రాధేయపడింది అతను రెచ్చిపోయి, మరి కొంత గట్టిగ గుంజుతున్నాడు కాని ఆమె 'తాళి'ని రెండు చేతులతో పట్టుకొని 'బాబు' నీకు పుణ్యముంటుంది మంగళసూత్రం వదులు మరేం వస్తువు కావాలన్నా తీసుకుపో' అంటూ శతవిధాల బ్రతిమలాడుతుంది.

"ఏమిటిరా, ఆడ పీనుగతో అంతసేపు లావాదేవి? ఒక్క తన్ను తన్ని తొందరగ తెములు!" అన్నాడొకడు వారిలో మందలించే ధోరణిలో!

ఇంతలో మంగళసూత్రం పట్టుకున్న వాడి నెత్తిన పిడుగుపాటులాగ వెనుక వైపు నుండి కర్రతో గట్టి దెబ్బ పడింది

"అబ్బా' అంటూ దిమ్మతిరిగి కూర్చున్నాడతను.

వెంటనే 'ఏమయిందిరా!" అంటూనే తన చేతిలోని కర్రతో ఆ వచ్చిన వ్యక్తిని ఎదుర్కొన్నాడు మరో దొంగ

ఆ కారు చీకట్లో అర నిముషంపాటు కర్రలు కొట్టుకుంటున్న శబ్దం వినిపించింది చివరకు అమ్మా' అన్న ఆడ గొంతు వినిపించింది.

తొందరచేసి గెంతండిరా' అనుకుంటూ దొంగలు

ఈ వేమన పద్యాలు

జలములు పుణ్య స్థలములు
గలవీ లోకములందు కడు దూరముగా
వెలసిన తీర్థ స్నానము
అలమటగద మోక్షమేది యలసట వేమా

సొమ్ముతో సహా ఉడాయించారు.

మరో ఐదు నిముషాలు గడిచాక, దొంగలు వెళ్ళిపోయారని నమ్మకం కుదిరాక గాని అందరి ఇళ్లల్లో లైట్లు వెలగలేదు.

మంగళసూత్రం - దక్కించుకోగలిగిన అనసూయమ్మ తేరుకొని "అమ్మో ఇక్కడెవరో అమ్మాయి పడిపోయింది!" అని కేక పెట్టడంతో బిక్కు బిక్కుమంటూ జనం మెల్లగ చుట్టూ చేరారు.

ఆమెను పరికించి చూచిన ఆ ఇల్లాలు

మగాళ్ళు

"అయ్యో!పక్కింటి మన డాక్టరమ్మేనండి' పాపం నా మంగళసూత్రం కాపాడడానికని వచ్చి దెబ్బలు తగిలి పడిపోయింది!" అంటూ బావురుమంది

చుట్టూ చేరిన జనంలో కలకలం బయలుదేరింది

"బలమైన గాయం తగిలిందేమో!'

"త్వరగ ఆసుపత్రికి తీసుకెళ్తే మంచిది"

"స్పృహ తప్పినట్లుంది.'

"ఎంత ధైర్యం చేసింది."

'ఆలస్యం చేయకుండ డాక్టరును పిలవడం మంచిది!"

తలో విధంగ అనుకుంటున్నారు. కాని ఎవ్వరూ కూడ ముందుకు వచ్చి ఆమెకు ఉపచారం చెయలేదు. "అబ్బా!" అంటూ మెల్లగ లేచి కూర్చుంది డాక్టర్ శారద.

"ఏమ్మా, ఎలా వుంది! సమయానికి వచ్చి ప్రాణానికి తెగించి ఆదుకున్నావు. నీ రుణం ఎలా తీర్చుకొను!" కన్నీళ్లు తుడుచుకుంటూ అంది అనసూయమ్మ.

"పర్వాలేదు! కొంచెం కళ్ళు తిరిగాయంతే! ప్రస్తుతానికి ఏదయినా ఫస్ట్ ఎయిడ్ చేస్తాను. తెల్లారాక ఆసుపత్రిలో చూపించుకుంటాను ... విచిత్రమేమిటంటే మా వారు జర్మనీ నుండి రిసర్చ్ పూర్తి చేసుకొని రేపే వస్తున్నారు. తలకు బ్యాండేజ్‌తోనే రిసీవ్ చేసుకోవాలేమో!" అంటూ నీరసంగ నవ్వింది.

అరె! డాక్టర్ శారద! ఆమె ఈ హడావిడిలో ఇక్కడికెందుకు వచ్చింది?" అన్నాడు భార్య తెచ్చిన కట్నంతో ఇల్లు కట్టించుకున్న ఏమాత్రం ప్రాక్టీసు లేని లాయరు అప్పుడే వచ్చి.

అనసూయమ్మకు హృదయం ఆక్రోశించి ఒళ్లు మండింది.

"ఎంత బాగా క్రాస్ ఎగ్జామిన్ చేశారండి! మీలాంటి మగాళ్లంతా చేతగాని వాళ్లయితేనూ, గాజులు తొడుక్కున్న అబల సాటి ఆడదాన్ని కాపాడడానికి ముందుకు వచ్చింది. పెద్ద - పెద్ద చదువులు, ఉద్యోగాలు, హోదాలు మీ మగాళ్లను పిరికివాళ్లను చేశాయి. మీకంటే ఒక మామూలు కూలివాడు మేలు! తన భార్యాబిడ్డలకు తన ప్రాణాలొడ్డి అయినా రక్షణ కలిగిస్తాడు.

అంత ఎందుకు? ఈ కాలనీలో అసలు పౌరుషం గల మగాళ్ళున్నారా, అని అడుగుతున్నాను. దొంగలకు భయపడి, ఇళ్లలోనే నక్కి కూర్చునే మగసిరి కలవాళ్ళు మీరంతా.

దొంగల్ని మీరు ఎదుర్కోనక్కరలేదు. కాలనీలో గల వాళ్లంతా కలిసి, కనీసం తలా రెండు రాళ్ళు వారిపై విసిరితే చాలు! దొంగలు కుప్పకూలి పారిపోతారు. వంతుల వారిగ మీరు కాలనీలో గస్తీ తిరుగుతుంటే దొంగలు ఇటు కన్నెత్తి కూడ చూడలేరు.

పక్కవారు ఏమయినా పరవాలేదనుకొనే స్వార్థపరులు మీరు. కనీసం భార్య మంగళసూత్రాన్ని కాపాడుకోలేని పిరికివాళ్ళు మీరు! అంతేకాదు, వాళ్ళు మరేం చేసినా నిస్సహాయులుగ చూస్తుండేవారే మీరంతా!

కండబలం ఉన్నా, లేకపోయినా, గుండెబలం నిబ్బరంతో ఈ అమ్మాయి నన్ను కాపాడింది ఈ వేళలేకుంటే భర్త బ్రతికి ఉండగానే మాంగల్యం పోగొట్టుకుని ఉండేదాన్ని ... ఛీ మీరొక మగాళ్లేనా!" అంది ఆవేశంగ.

ఒక్క మగాడు కూడ సిగ్గుతో వంచిన తల ఎత్తలేదు. □